# మనసు ప్రధానం

-తాటికోల పద్మావతి

పున్నమి వెన్నెల పిండారబోసినట్లు దివి నుండి భువికి దిగివచ్చి నేలతల్లిని వెన్నెలలో స్నానమాడిస్తున్నది. ఆ వెన్నెల్లో ప్రేమికులు కబుర్లు చెప్పుకొంటారు. పిల్లలు ఆటలాడుకొంటారు. పెళ్ళయిన దంపతులు విరహ వేదనతో వివశమై పోతుంటారు. అందరినీ రకరకాలుగా ఇష్టపడేటట్లు ఆశరచ్చంద్రికలు వయ్యారాలు ఒలకబోస్తున్నాయి. ఆకాశంలో చంద్రుడు నిండుగా, నవ్వుతున్నాడు. ఇదంతా నా మహిమే అన్నట్లు.

మేడపైన గది కిటికీలో నుంచి భర్త కోసం ఎదురు చూస్తున్నది కారుణ్య. పది గంటలు దాటింది. పిల్లలిద్దరూ ఆదమరచి నిద్రపోతున్నారు. సాయంత్రం స్కూలు నుంచి రాగానే ట్యూషన్‌కి వెళ్తారు. ఇంటికి వచ్చేసరికి అలసిపోయి ఉంటారు. వాళ్ళకి తొందరగా భోజనం తినిపించి నిద్రపుచ్చుతుంది. తను మాత్రం ఎంత రాత్రయినా భర్త వచ్చేవరకు ఎదురు చూస్తుంటుంది. గడియారం పదకొండు కొట్టింది. భర్త ఇంకా రాలేదు. ఆకలి, నిద్ర. రెండిటిని జయించింది. భర్తని జయించటం కష్టంగా ఉంది. పెళ్ళయిన కొత్తలో సాయంత్రం ఐదు గంటలకల్లా ఇంట్లో ఉండేవారు. సైకిలు మీద వెళ్ళి కూరలు తెచ్చేవారు. వచ్చేటపుడు తనకి మల్లెపూలు మరచిపోయేవారు కాదు. పిల్లలు పుట్టేవరకు ఒక్క క్షణం విడిచి ఉండలేదు. పురిటికి పుట్టింటికి వెళ్ళినా నెలలోపలే బిడ్డని ఎత్తుకొని వచ్చింది. అన్ని పనులు తాను చేసుకోలేదని పనిలో కూడా సాయం చేసేవారు. నీళ్ళు పట్టడం, కుక్కరు పెట్టడం, కూరలు తరగడం లాంటివి చేసేవారు. పిల్లలు పెరిగారు, వాళ్ళని స్కూల్లో వేశారు. సుధాకర్‌కి ప్రమోషన్ వచ్చింది. స్కూటరు కొన్నాడు. ప్రతి ఆదివారం భార్యా పిల్లల్ని సినిమాలకు, షికార్లకు తిప్పేవాడు. ఆ రోజులే బాగున్నాయి. అపుడు ఎండ కూడా చల్లగా అనిపించేది. ఇప్పుడు కాసే వెన్నెల శరీరాన్ని భగభగ మండిస్తున్నది.

సుధాకర్ ఇప్పుడు ఆఫీసరయ్యాడు. ప్రతిరోజూ ఇంటి ముందుకి జీపు వస్తుంది. జీపు రాగానే వెళ్ళిపోతారు. భోజనం చేయటానికి కూడా తీరుబడి ఉండటంలేదు. మధ్యాహ్నం ఇంటికి రావటం మానేశారు. సాయంత్రం ఆరు గంటలకు వచ్చి ఎన్నాళ్ళయిందో. బాధ్యతలు పెరిగితే మనిషిలో మార్పు రావడం సహజం. ఆదాయం పెరిగితే వచ్చిన మార్పులు అనర్థాలకు దారితీస్తాయంటారు. సుధాకర్‌లో ఈ మార్పు ఎందు కొచ్చిందో అర్థంకాదు.

కారుణ్య రెండు కళ్ళు కిటికీలో నుంచి బయటికి చూస్తున్నాయి. తొమ్మిది గంటలకే వచ్చాడు ఎదురింటి సురేష్. ప్రైవేట్ ఉద్యోగం అయినా టంచన్‌గా ఇంటికి వస్తాడు. భార్యతో కబుర్లు చెప్తాడు. వేడి వేడి టిఫిన్ చేసిపెడితే తింటూ కబుర్లతో కాలక్షేపం చేస్తారు. సురేష్ రాగానే నవ్వుతూ తలుపులు తీసి వెంటనే తలుపులు మూసేస్తుంది. వాళ్ళిద్దరి మధ్యా అప్పుడు ఏం జరుగుతుందో కారుణ్యకు బాగా తెలుసు.

అయిదింటికే ఇంటికి వచ్చి తలుపు కొట్టగానే పనిలో ఉన్నదల్లా వెంటనే వచ్చి తలుపు తీయగానే సుధాకర్ లోనికి వస్తూనే రెండు తలుపులు మూసేవాడు. వెళ్ళిపోతున్న కారుణ్యను వెనుక నుంచి జడపట్టుకుని గుంజగానే భర్త గుండెలపై వాలిపోయేది. నేను రాగానే నువ్వెక్కడికి తప్పించుకుంటున్నావు?

అబ్బ ఉండండి, కాఫీ కలిపి తెస్తానంటున్నా వినిపించుకోకుండా అబ్బ, నీ తియ్యటి పెదవులుండగా కాఫీ ఎందుకు. ఉదయం నుంచి ఆఫీసులో అలసిపోయి వచ్చాను. నీ కోసం ఆఘమేఘాల మీద వస్తే దూరంగా పారిపోతానంటే నిన్ను వదిలిపెడతానా అంటూ రెండు అరచేతుల మధ్య భార్య ముఖాన్ని నింపుకుని కళ్ళల్లో కళ్ళుపెట్టుకుని చూస్తూ మెల్లగా చెవిలో చెప్పిన రహస్యం వినగానే 'ఛీ! పొండి' అంటూ మరింత సిగ్గుల మొగ్గయి పోయేది.

పాత జ్ఞాపకాలు మనసుని కలచి వేస్తున్నాయి. కళ్ళు జలపాతాలై తెల్లటి వెన్నెల మసక మసగ్గా కనబడుతోంది.

సెకండ్ షో సినిమా వదిలారు. రెండిళ్ళ ఆవల ఆటో వచ్చి ఆగింది. ఆటో పక్కగా నిలిపివేసుకున్న కాకీ కోటు విప్పి ఆటోలో సీటు క్రింద పెట్టాడు. అప్పటికే లక్ష్మి వచ్చి అక్కడ నిలబడింది. లోపల నుంచి రెండు క్యారీ బ్యాగ్‌లు బయటికి తీశాడు. ఒక దాంట్లో కూరగాయలు, రెండో దాంట్లో పండ్లు, పూలు ఉన్నాయి.

"లక్ష్మీ, ఇంకా నువ్వు నిద్రపోలేదా? ఇంతసేపు మెలకువగా ఉంటే నీ ఆరోగ్యం చెడిపోతుంది. వేళకి మందులేసుకుంటున్నావా? నా కోసం ఎదురు చూడొద్దని నీకు ఎన్నిసార్లు చెప్పాను. బాడుగలు ఎక్కువైతే ఒక్కోసారి రావడం ఆలస్యం అవుతుంది. బాబా పడుకొన్నాడా? ఇవిగో నీ కోసం పళ్ళు తెచ్చాను. తిను" అంటూ లక్ష్మి భుజాల మీద చెయ్యి వేసి లోపలికి తీసుకెళ్ళాడు రాంబాబు.

వరండాలో నిలబడి వున్న కారుణ్యకు ఆ జంట అన్యోన్యతను చూస్తుంటే ముచ్చటేసింది. ఎండయినా, వానయినా రేకుల ఇంట్లో కాలం గడుపుతున్నారు. కష్టపడి ఆటో నడిపి డబ్బు సంపాదిస్తాడు. వచ్చిన దాంట్లోనే కొంచెం వెనకేసుకుంటూ రెండుపూటలా తృప్తిగా తింటారు. సంతోషంగా ఉంటారు.

మెట్ల మీద నుంచి తూలుకుంటూ కోటు చేత బట్టుకుని వస్తున్నాడు సుధాకర్.

"టైమెంతయిందో చూశారా?" అంది కారుణ్య.

"ఆఫీసయిపోయినాక టైముతో పనేముంది. ఫ్రెండ్స్‌తో బయటికి వస్తే టైమే తెలీదు. పార్టీల్లో మునిగి తేలితే మీకు టైమెలా తెలుస్తుంది చెప్పండి. ఇంట్లో భార్యా బిడ్డలు ఉన్నారన్న విషయం మరచిపోయారు. ప్రతిరోజూ ఆఫీసులో ఏదో పార్టీలంటూ తాగి ఆలస్యంగా ఇంటికొస్తున్నారు. మీ ఆరోగ్యం చెడిపోవటమే కాకుండా డబ్బంతా ఖర్చు చేస్తున్నారు. ఇల్లు, వళ్ళు గుల్ల చేస్తున్నారు. నా మాట వినండి, ఈ త్రాగుడుకు బానిస కాకండి. మీ మేలు కోరే చెబుతున్నాను.

"నా మంచి చెడు నాకు తెలుసు. నువ్వేమీ చెప్పనవసరం లేదు. వెళ్ళి పడుకో. నేను భోజనం చేసి వచ్చాను. నా కోసం ఎదురు చూడక్కరలేదు. నా డబ్బు నా ఇష్టం. నా ఇష్టం వచ్చినట్టు ఖర్చుచేస్తాను. నీకనవసరం, ఇంటికి వస్తే చాలు ప్రశాంతంగా ఉండనీయరు. ఛీ.." అని ఛీదరించుకుంటూ కోటు పక్కన పారేసి, బూట్లు విప్పి గదిలోకెళ్ళి మంచం మీద వాలిపోయాడు.

మనసులో బాధను దిగమింగి ఆకలి బాధ మరచిపోయి నిద్రాదేవిని కరుణించమంటూ వేడుకొంది.

తెల్లవారింది. దైనందిన కార్యక్రమాలు జరిగిపోతున్నాయి. ఆఫీసుకి బయలుదేరాడు సుధాకర్.

"ఏమండీ, బాబుకి స్కూల్ ఫీజ్ కట్టాలి" అంది కారుణ్య.

"కట్టొచ్చులే, తొందరేముంది. ఇప్పుడు నా దగ్గర డబ్బు లేదు."

"పిల్లల ఫీజు కట్టాలంటే డబ్బు లేదంటారు. ఆఫీసు వదలగానే పార్టీ చేసుకోవటానికి డబ్బెక్కడి నుంచి వస్తుంద"ంటూ గట్టిగా నిలదీసింది.

"రోజూ నా డబ్బే ఖర్చుపెడతాననుకుంటున్నావా? ప్రతిరోజూ ఎవరో ఒకరు పార్టీ ఇస్తామంటారు. ఊరికే వచ్చేదాన్ని ఎలా వదులుకోమంటావు?"

"ఊరికే వచ్చేది ఉపద్రవం తెచ్చిపెడుతుంది. మొదటి రోజు పార్టీ అన్నారు. సరదాగా వెళ్ళానన్నారు. రెండోసారి బలవంతం చేశారు. ఆ సరదా కాస్తా అలవాటై కూర్చుంది. ఆ అలవాటు సాలెగూడె లాంటిది. దాంట్లో చిక్కుకుంటే బయటపడడం కష్టం."

"నీ ఉపోద్ఘాతం ఆపి త్వరగా భోజనం వడ్డించు. జీపు వచ్చే టైమైంది."

"మీదే ఆలస్యం" అంటూ భోజనం రెడీ చేసింది. జీపు రావటం, సుధాకర్‌ని ఎక్కించుకుని తీసుకెళ్ళడం జరిగింది. పిల్లలిద్దరూ స్కూలుకు వెళ్ళారు. కారుణ్య ఇంటి పనంతా ముగించుకుని టీవీ ముందు కూర్చుంది.

## స్థానబలిమి

మార్బుల్‌రాయి
విగ్రహంగా మలిచి కొలిస్తే
దేవతామూర్తి
ఇంట్లో పరచి నడిస్తే
ఫ్లోరింగు రాయి.

## విలువ

అర్ధాంగి విలువ
అర్థమయింది
పదిపదులు దాటిన
ఒంటరి బ్రతుకులో

## పుస్తక పఠనం

ఉత్తమ గ్రంథాలు
చదువు చివరి శ్వాసవరకు
భౌతిక బాధలుండవు
శిశిరానికి చోటుండదు
మనసంతా వసంతం
జీవితంలో మంచి నేస్తాలు

-పరుచూరి శ్రీనివాసరావు

ఆ సినిమాలో కూడా విలన్ తాగొచ్చి భార్య మీద చేయి చేసుకుంటాడు. ఆ దృశ్యాన్ని చూడలేక టీవీ ఆపేసింది.

భర్త ఆటో నడపడానికి వెళ్ళగానే పనికొస్తుంది లక్ష్మి. ఆమెకి ఇంట్లో కూర్చుంటే తోచదు. రోజూ వచ్చి పని పూర్తికాగానే కాసేపు లక్ష్మితో కబుర్లు చెప్పి వెళ్తుంది. సాయంత్రం నాలుగింటికల్లా వచ్చి అంట్లు తోముతుంది.

"ఏమే లక్ష్మీ, ఒక మాట అడుగుతాను ఏమీ అనుకోవుగా" అంది కారుణ్య.

"అడగండమ్మా. ఇందులో దాపరికం ఏముంది?"

"మీ ఆయన రోజూ ఆటో తోలతాడుగదా. రిక్షా తొక్కేవాళ్ళు, ఆటో తోలేవాళ్ళు ప్రతిరోజూ తాగుతారని విన్నాను. తాగనిదే పనిచేయలేరని కూడా విన్నాను. మరి నీ భర్త తాగకుండా ఉంటున్నాడా?"

లక్ష్మి కారుణ్య మాటలకు నవ్వుకుంది. "ఇదా! మీ సందేహం. మీరన్నది నిజమేనమ్మా! కానీ నా భర్తకి మాత్రం తాగడం అలవాటు లేదు. ఎంత పొద్దు పోయినా సంపాదించిన డబ్బు తీసుకుని ఇంటికి వస్తాడు. ఆ తాగుడే కనుక అలవాటుంటే దారిలో డబ్బు దారిలోనే మాయం అవుతుంది. నేను, నా బిడ్డ పస్తులుండటమే గాకుండా ప్రతిరోజూ తన్నుకోవడం, తిట్టుకోవడం, ఏడుపులు, పెడబొబ్బలతోనే సరి పోతుంది. ఆ అలవాటు లేదుగాబట్టే నేను సుఖంగా ఉండగలుగుతున్నాను. తీరిందామ్మా మీ సందేహం. నే నొస్తానమ్మా" అంటూ వెళ్ళిపోయింది లక్ష్మి.

వచ్చిన డబ్బు చీటి కడతారుట. త్వరలోనే ఎక్కడో స్థలం కొనాలని చూస్తున్నామంది.

నిగ్రహం కోల్పోయిన వ్యక్తికి ఎంత నూరిపోసినా మనిషిలో మార్పు రాదు. సుధాకర్ పూర్తిగా తాగుడికి బానిసైపోయాడు. వచ్చిన జీతం సరిపోక అప్పులు చేస్తున్నాడు.

అలవాటనేది ఉన్నవాడికి, లేనివాడికి ఒకటే మనసుని అదుపులో ఉంచుకుంటే మంచిది. తాగాలనుకొంటే డబ్బు లేకపోయినా అలవాటు చేసు కుంటాడు. "మీ ప్రవర్తన బాగుండటం లేదు. అప్పుల వాళ్ళు ఇంటిమీదకి వచ్చి అడుగుతుంటే తల కొట్టేసి నట్లుంది. నన్ను, పిల్లల్ని ఏం చేయాలనుకుంటు న్నారు?"

"ఉందిగా మీ పుట్టిల్లు. పిల్లల్ని తీసుకుని వెళ్లిపో."

"అంటే మీ ఉద్దేశం మేము ఏమైపోయినా ఫరవా లేదు. మీరు మాత్రం అప్పులు చేస్తూ తాగి తందానా లాడుతానంటారు. మీరు అప్పులు తీర్చడానికి ఉన్న ఇల్లు కాస్తా సరిపోదు. నా మాట వినండి. ఉన్న ఉద్యో గం కూడా పోయిందంటే రోడ్డున పడాలి."

చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లయింది. కారుణ్య ఎంత చెప్పినా వినక ఉన్న ఇల్లు కాస్తా అమ్మాడు. అప్పులకు సరిపోయింది. అద్దె ఇల్లు వాళ్ళు మాత్రం ప్రతినెలా అద్దె కట్టకపోతే ఊరుకుంటారా? ఫస్టు తారీఖు రాగానే అద్దె ఇవ్వాలి. ఒకటి రెండు నెలలు చూస్తారు. ఇల్లు ఖాళీ చేయమంటారు. అదీ జరిగింది. ఒకపూట తింటే మరోపూట పస్తులుండాల్సి వస్తోంది.

ఆఫీసు డబ్బు వాడుకున్న కారణంగా సుధాకర్ని సస్పెండ్ చేశారు. పైసా అప్పిచ్చేవాళ్ళు కనబడలేదు. సాయంత్రం కాగానే నాలుక పీకేస్తోంది. తాగడానికి చేతిలో డబ్బులాడటం లేదు. ఇంట్లో ఉన్న బంగారం కూడా మాయమైంది. స్నేహితులు తప్పించుకున్నారు.

## కవిత్వం!

కవులంతా
కవితా గానాలతో
చప్పట్ల ప్రశంసలతో
శ్రమశక్తి మీద విజృంభించేరు!
ఆ ఆనంద కోలాహలంలో
కుర్చీలన్నీ చిందర వందర...
కవిత్వం తెలీని
ఒకే ఒక్కడు
శ్రమనంతా క్రోడీకరించి
కుర్చీలన్నీ క్రమబద్ధీకరిస్తున్నాడు!

## శేషేంద్ర!

అడవి కొప్పులో
పూల తోటల్ని
సర్దడం అలవాటు!
అడవి నిడివిలో
రుధిర జలాన్ని
సాకడం రెప్పపాటు!!

-జి. జి. కె. రావు

కనబడితే అప్పు అడుగుతాడని భయంతో దూరంగా తొలగిపోతున్నారు. ఇంట్లో వంటకి బియ్యం లేవని కారుణ్య చెప్పింది. బియ్యం కోసమని అడిగినా ఎవరూ నమ్మి పైసా ఇవ్వరు. మంచీ మర్యాదా అన్నీ పోయాయి. గెడ్డం పెరిగింది. బట్టలు మాసిపోయాయి. రోడ్డు మీద వస్తుంటే పిచ్చాడనుకుని వింతగా చూస్తున్నారు. కుక్కలు మొరుగుతున్నాయి. ఇంటికి వెళ్ళబుద్ధి కాలేదు. కాసేపలా పార్కులో కూర్చోవాలని వెళ్ళాడు సుధాకర్. మనసంతా గందరగోళంగా ఉంది. తానెందుకిలా తయారయ్యాడు? తన తోటి స్నేహితులంతా ఇళ్ళు కట్టుకున్నారు. బైక్‌లు కొనుక్కున్నారు. పిల్లల్ని మంచి కాన్వెంటుల్లో చదివిస్తున్నారు. వాళ్ళకీ తాగుడు అలవాటుంది. అయితే వారికీ, నాకూ తేడా ఏమిటి?

రంగయ్య భార్యా, పిల్లల్ని తీసుకుని పార్కుకి వచ్చాడు. వాళ్ళు నాన్నా అవి కావాలి, ఇవి కావాలంటూ వచ్చినవన్నీ అడుగుతుంటే వాళ్ళమీద కసురుకోకుండా ఓపిగ్గా అన్నీ కొనిస్తున్నాడు. భార్య పక్కనే ఉంది. ఐస్‌క్రీం కాని ఆమెకొకటి ఇచ్చాడు. ఇతను రంగయ్యేనా? అని అనుమానం వచ్చింది సుధాకర్‌కు. అతను తినడానికి లేక పస్తులున్న రోజులున్నాయి. తన దగ్గర ఎన్నోసార్లు చేబదులు తీసుకున్నాడు. ఆ డబ్బులు ఇంటిదాకా చేరేవి కావు. సారా కొట్లో దూరి తాగొచ్చి భార్యను చితకబాదేవాడు. పాపం అతని భార్య ఆత్మహత్యకు కూడా ప్రయత్నించిదని విన్నాను. ఆశ్చర్యంగా ఉందే అనుకున్నాడు.

సుధాకర్‌ని చూసిన రంగయ్య, "బాబుగారూ, మీరా? ఏమిటిలా వంటరిగా కూర్చున్నారు. పిల్లల్ని కూడా తీసుకొస్తే సరదాగా ఆడుకునేవారు గదా! ఏంటండీ అలా ఆశ్చర్యంగా చూస్తున్నారు. ఈ తాగుబోతు రంగయ్య భార్యా పిల్లలతో సరదాగా ఎలా గడుపుతున్నారనా? తాగుడుకి బానిసై నేనేం కోల్పోయానో తెలుసుకున్నాను. అందరిచేతా ఛీ, ఛా అనిపించుకుంటూ నానా మాటలు పడ్డాను. తాగుడు మన ఒక్కరికే ఆనందాన్నిస్తుందిగాని ఎంతో మందిని బాధపెడుతుంది. ఇల్లు, వళ్ళు గుల్లచేస్తుంది. పరువు పోయి బజారున పడ్డాం. ఇంట్లో వాళ్ళని పస్తులుంచి మనం సుఖపడితే, అది మన జీవితాన్నే నరకం చేస్తుందని తెలుసుకోలేక మరణానికి దగ్గరగా చేరుతున్నాం. నా కళ్ళు తెరుచుకున్నాయి. భార్యా బిడ్డలు లేని జీవితం వ్యర్థమనిపించింది. ఆరోజు నుంచి తాగడం మానేశాను. నా భార్య ఆత్మహత్యా యత్నం పదే పదే నా కళ్ళముందు కనబడుతోంది. తల్లి లేని ఆ బిడ్డల భవిష్యత్తు ఊహించలేకపోయాను. తల్లి లేక, తండ్రి తాగుబోతయితే పిల్లలు వీధిన పడతారు. ఆకలి కోసం చేయరాని తప్పులు చేస్తారు. చదువు సంధ్యలు లేక ముష్టెత్తుకుంటూ చిల్లర దొంగతనాలు చేస్తూ, బజారు రౌడీలుగా, గూండాలుగా, నేరస్తులుగా తయారవుతారు. చెప్పండి బాబూ, పిల్లల్ని నేరస్తులుగా తయారు చేయడం మంచిదంటారా?"

రంగయ్య కళ్ళ వెంట నీళ్ళు కారుతున్నాయి. భుజన వున్న కండువా తీసి తుడుచుకున్నాడు. "మనం సమాజంలో బ్రతకాలంటే మనసుని అదుపులో ఉంచుకోవాలి. మనసు ప్రధానం. మనసుని అదుపులో ఉంచుకోగలిగితే దేన్నయినా జయించవచ్చు"

"చాలు రంగాయ్యా చాలు. ఇంతవరకు నువ్వు చెప్పింది చాలు. ఇప్పటివరకూ నన్ను పతనం చేయాలని చూసినవారే గాని, నీలా హితవు చెప్పినవారెవరూ లేరు. నువ్వు నిజంగా నా కళ్ళు తెరిపించావు. నీలాంటి స్నేహితుడుంటే ఎప్పుడో బాగుపడేవాడిని. వస్తా" అంటూ గబగబా అడుగులు వేసుకుంటూ ఇంటికెళ్లాడు.

కారుణ్య మిషనకు కుట్టి సంపాదించిన డబ్బుతో బియ్యం తెచ్చి పిల్లలకు వండిపెట్టింది. పిచ్చివాడిలా ఇంటికి వచ్చిన భర్తను చూసి భోజనం పెడతాను, రండంటూ ప్లేటులో అన్నం కలిపి తెచ్చింది. మురికి పట్టిన మనసును ప్రక్షాళన చేసుకున్నాడు. పశ్చాత్తాపంతో చేసిన తప్పును కడిగేసుకున్నాడు.

పేరులోనే గాకుండా మనసంతా కారుణ్యాన్ని నింపుకున్నావు. ఇంకా నన్నాదరిస్తున్నావంటే నీలాంటి భార్య దొరకడం నిజంగా నా అదృష్టం.

అన్నం పళ్ళెం చేతిలోకి తీసుకుని ముద్దలు చేసి భార్య నోటికి అందించాడు. అపురూపమైన ఆ క్షణం కలకాలం మిగలాలని కోరుకుంది. "రేపటి నుంచి ఏదైనా పనిలో చేరుతాను. పిల్లల్ని, నిన్ను బాధపెట్టను. ఈ రోజు నుంచి తాగటం మానేస్తున్నాను. కారుణ్యా నన్ను నమ్ముతావుగదూ!"

జవాబుగా భర్త ఎదపై వాలిపోయింది. అమావాస్య వెళ్ళిపోయాక మళ్ళీ పున్నమి వచ్చింది. ఆ చల్లని వెన్నెలలో ఎన్నో కబుర్లు, అలకలు, చిరుకోపాలు దొర్లిపోయాయి. ప్రతిరాత్రి వసంతి రాత్రిలా గడిచిపోతోంది.

■